

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చుకోవాలి

శిక్షణతో విద్యార్థుల భవితకు బాట

కలెక్టర్ విజయేందిర బోయి

2




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 09 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న టీమ్స్ (తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్) ఆస్పత్రి పనులను వేగవంతం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆస్పత్రి ప్రాంగణాన్ని సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.



## టీమ్స్ నిర్మాణ పనుల్లో కొత్త ఊపు

### అల్వాల్ టీమ్స్ ఆస్పత్రి నిర్మాణంపై సమీక్ష





ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండాలని సూచనలు

**కాప్రా /అల్వాల్, అక్షిత ప్రతినిధి :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న టీమ్స్ (తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్) ఆస్పత్రి పనులను వేగవంతం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆస్పత్రి ప్రాంగణాన్ని సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ అత్యవసర ..మిగతా 2లో



## మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు

సన్నబియ్యానికి రూ.500 బోనస్

తిప్పర్తిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తిప్పర్తి, అక్షిత న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి ..మిగతా 2లో



## ప్రతిష్టాత్మకంగా భూభారతి

దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని ..మిగతా 2లో





## కట్టుదిట్టంగా ఎన్నికల విధులు చేపట్టాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం/అక్షిత బ్యూరో : ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ మధిర నియోజకవర్గంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి బుధవారం పర్యటించారు. మధిర మండలం పరిధిలోని 175 మంది స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ వేదిక నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ట్రైనింగ్ ..మిగతా 2లో

## టీమ్స్ నిర్మాణ పనుల్లో కొత్త ఊపు

మొదటి పేజీ తరువాయి...

విభాగం, అవుట్ పేషంట్ బ్లాక్, వార్డులను పరిశీలించారు. అత్యవసర కేసుల కోసం ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందే రోగులకు అవసరమైన ఆధునిక పరికరాలు, సదుపాయాలు సమగ్రంగా అందుబాటులో ఉంచాలని ఆస్పత్రి బృందాన్ని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, టీమ్స్ ఆస్పత్రి పూర్తయితే సమీప జిల్లాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వంగానే అందుబాటులోకి వస్తాయి. పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా, ఇక్కడే ఆధునిక వైద్య సదుపాయాలు లభిస్తాయి" అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీమ్స్ నిర్మాణ పనుల్లో కొత్త ఊపు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆస్పత్రిని ప్రారంభించినప్పటికీ, బిల్లులు చెల్లించక పనులను మధ్యలో ఆపేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును పూడ్చి, రెండు దశల్లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే దిశగా కృషి చేస్తోంది అని వివరించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆలస్యం లేకుండా అన్ని విభాగాల పనులు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం అని మీడియా ముఖంగా తెలిపారు.

## కట్టుదిట్టంగా ఎన్నికల విధులు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు. రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి తీసుకున్న దగ్గర నుంచి మళ్లీ అప్పగించే వరకు పూర్తి బాధ్యత పోలింగ్ సిబ్బందిపై ఉంటుందని అన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. శిక్షణకు రాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మనం చేసే ప్రతి పని నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దారు రాంబాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా భూభారతి



మొదటి పేజీ తరువాయి...

సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిద్ అలీ, రమేష్, కృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు



మొదటి పేజీ తరువాయి...

సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా , 17% మించకుండా తీసుకురావాలని, చెత్త, చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం జరిగిందని .రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /-రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు.జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలియజేశారు.



కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఉన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చుకోవాలి

### శిక్షణతో విద్యార్థుల భవితకు బాట

### కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఏటిసిలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని, విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ క్లాసులు ఆధునిక యంత్రాలతో సమగ్రంగా నిర్వహించాలని, విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఏటిసి లో ఆధునిక సాంకేతిక శిక్షణ కోర్సుల గురించి కలెక్టర్ కు ప్రిన్సిపాల్ వివరించారు.



ప్రిన్సిపల్స్, బోధనా సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. ఏటిసిలో అందిస్తున్న కోర్సులు దేశీయంగా మాత్రమే కాకుండా విదేశాలలో కూడా అత్యుత్తమ ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులని, అందువల్ల విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు అందించడం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.



తొలుత జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని బాదం రామస్వామి, సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియం, మున్సిపాలిటీలో కళా భారతి, భవనాలను కలెక్టర్ పరిశీలించారు. బాదం రామస్వామి, సరోజా దేవి మున్సిపాలిటీ గోల్డెన్ జూబ్లీ ఆడిటోరియంను పరిశీలించి కావలసిన రిపేర్ ల గురించి తెలుసుకుని సూచనలు చేశారు. కళా భారతి నిర్మాణంను పరిశీలించి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీ బి. శాంతయ్య, బాలికల ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. గోపాల్ నాయక్, ఐటిఐ,ఏటిసి బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల

# క్రీడలు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్, అక్షిత బ్యూరో:** 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ:"విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని అన్నారు.

విద్యార్థులు క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రీడలలో రాణించాలని తెలిపారు... విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ



క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి, జిసిడిఓ ఫ్లారెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు,



ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఈటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జిఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్యఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ హేయమైన చర్య



**వరంగల్, అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ కార్యక్రమం బుధవారం 13వ డివిజన్ లోని దేశాయిపేట ప్రధాన కూడలి వద్ద స్థానిక కార్పొరేటర్ "సురేష్ కుమార్ జోషి నిర్వహించారు, ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఓటు చోరీ హేయమైన చర్య అని ప్రజాస్వామ్యానికి ఇది మాయని మచ్చగా మిగిలిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను ప్రసన్న, డివిజన్ బోట్ల ప్రసాద్,దాదు విజయ్ రావ్, జన్ను అనిల్ కుమార్, సిలువేరు నగేష్,షైక్ వహీద్, సుధాకర్, సంతోష్, రాజేందర్,రాజశేఖర్, ప్రభాకర్,శ్రీను, బంగారి, మహిళా నాయకులు దార సునీత, రజిత డివిజన్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో అసత్యాలు ప్రచారం చెయ్యొద్దు

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 08, అక్షిత న్యూస్:** ఇతరుల మనోభావాలను భంగపరిచే విధంగా సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చెయ్యొద్దని బుధవారం ఒక ప్రకటనలో సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్ తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లకాంపాడు గ్రామంలో మంగళ వారం రాత్రి చోటు చేసుకున్న ఘటనపై ఆయన స్పందించారు. గ్రామానికి చెందిన యువతి మంగళవారం రాత్రి సమయంలో తన ఇంటి నుండి వెళ్తుండగా అదే గ్రామంలోని వెరొక బజార్ నందు తనకు దగ్గర బంధువులైన ఇద్దరు అన్నలు, బావ వరస అయ్యే వ్యక్తులు తనను వేధింపులకు గురి చేశారని, బావ వరస అయిన వ్యక్తి యువతిని పట్టుకుని వేధిస్తుండగా గట్టిగా అరవడంతో, తన వెనకాలే వస్తున్న యువతి అమ్మను చూసి అక్కడి నుంచి ఆ ముగ్గురు వ్యక్తులు పారిపోయారని ఈ విషయం పై రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆ వ్యక్తుల పై పోక్సో చట్టం కింద నందు కేసు నమోదు చేశామన్నారు. అయితే కేసు ఇంకా దర్యాప్తు లో ఉన్నదని, ఎలాంటి బలవంతపు అత్యాచార యత్నం జరగలేదని, ఈ మేరకు అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:** బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం లో పెండింగ్ ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల బకాయిలు నిధులు విడుదల చేయాలని హన్మకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో బిసి ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జాక్ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ గత



మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ ఫీజు బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించి విద్యార్థుల ను పాఠశాలలకు,హాస్టల్ లోకి తీసుకోవాలి లేని పక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మేకల.సుమన్ గూగులోత్ రాజన్న నాయక్ ధర్మ సమాజ్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మైదం .రవి. వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్కూరి సునీల్ యేసోబు మురళి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పేరెంట్స్ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయండి.





**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు చరణ్ (బాబి) తో కలిసి మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణాన్ని పూర్తి చేయుటకు తగిన నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కోరడం జరిగింది.అందుకు స్పందించి అంబేద్కర్ భవన్ నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేసి త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర కి ప్రకాష్ గౌడ్ ఆదేశించడం జరిగింది. ఇ సందర్భంలో పూలపల్లి రాజేందర్ రెడ్డితోపాటు అంబేద్కర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చరణ్ (బాబి) గారు, ప్రధాన కార్యదర్శి రాహుల్, అసోసియేషన్ సభ్యులు , గౌతమ్ రాజ్, అవినాష్, ప్రదీప్, అభిషేక్ కమిషనర్ శరత్ చంద్ర కు వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులను త్వరలో మంజూరు చేసేలా చూస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో పాటు మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి తదితరులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణ ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో 'బాకీ కార్డ్' ఉద్యమం

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో "బాకీ కార్డు ఉద్యమం ప్రారంభించారు.డివిజన్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ..కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను విస్మరించడం, ప్రజలను మభ్యపెట్టడం తీవ్రంగా ఖండించారు .ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీయాలి ,ప్రజాస్వామ్య బదిలీకి భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు సిద్ధం కావాలన్నారు.

ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ ఉందో తెలిసేలా "కాంగ్రెస్ బాకీ కార్డు" లు ప్రతి గడపగడపకు ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గతంలో "మోసపోతే గోస



పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారని, అదే ఇవాళ నిజమైందని కార్తీక్ రెడ్డి అన్నారు,మొదటి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారని కానీ ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు. బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నేడు మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధును కూడా బంద్ చేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు.. ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని కార్తీక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి రమేష్ ముదిరాజ్,సోమల రాము యాదవ్, గుమ్మడి కుమార్, ముఖిత్ చంద,మైసిరెడ్డి, భూదేవి, అరుణ రెడ్డి, సరిత మహేష్, మహేందర్ ముదిరాజ్,అక్కెమ్ శ్రీనాథ్ యాదవ్, లయన్ కార్తీక్, సమరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,శివ ముదిరాజు,కే. జగదీష్, గంజి రాజు,ఎస్ అశోక్ కురుమ, బాలరాజు యాదవ్,జి. శ్రీకాంత్, జి మహేష్,భగవాన్ దాస్, యువనాయకులు వెంకట్,రోహిత్, భరత్,సంపత్, శేఖర్,భాస్కర్, మల్లేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు చెర్కు జగన్నాథం

**ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుదాం...**

**సిర్పంగి స్వామి**

**సిపిఎం మండల కార్యదర్శి**



**వలిగొండ /అక్షిత న్యూస్:** జీవితాన్ని పేద ప్రజలకోసం అంకితం చేసిన త్యాగ మూర్తి గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్కు జగన్నాథం ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.బుధవారం రోజున చెర్కు జగన్నాథం 28వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ చెర్కు జగన్నాథం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘంలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ గ్రామ సర్పంచ్ గా ఎదగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్ధపర శక్తులు అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండల కేంద్రంలో 1997 సంవత్సరములో అక్టోబరు 8వ తేదీన మధ్యాహ్నం సమయంలో నడి రోడ్డుపై దారుణంగా హత్య చేయించారని అన్నారు జగన్నాధాన్ని చంపినంత మాత్రాన సిపిఎం వెనక్కి పోలేదని మరింత ముందుకు పోతూ ప్రజలకు చేరువైందన్నారు గోకారం గ్రామ సర్పంచ్ గెలుస్తూ జగన్నాథం ఆశయాలను సాధిస్తుందన్నారు.

జగన్నాథం కోరుకున్న దోపిడీ పీడనలేని వ్యవస్థను తీసుకురావడం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు జగన్నాథం ఆశయ మార్గంలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య, గూడూరు బుచ్చిరెడ్డి,ధ్యానబోయిన యాదగిరి, కోరబోయిన మహేష్, నిలిగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం.



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:** మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన అందుగుల కుశ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు కలిసి వారితో కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, నాయకులు జాజుల స్వామి గౌడ్, జాజుల శంకర్,జీనుకుంట్ల ముత్యాలు, అందుగుల యాదయ్య, జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం

**వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్, అక్షిత బ్యూరో:** ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెట్టున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహన దారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రదానం రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాలని. ముఖ్యం ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని. అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్ష కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం" అని సీపీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

**పొన్నం మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది.**

**తీవ్రంగా నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ**

**మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు.రామన్నపేట సుభాష్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లా డుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్ ను ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళి తులు, బలహీన వర్గాల ముస్థ దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిసిద్దుకునే విధంగా వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి అడ్డూరి లక్ష్మణ్ చాలా సున్నితమైన విశాలమైన మనస్తత్వం కలిగినవాడని అన్నారు. వివాదాలకు తావు లేకుండా అందరితో కలుపుగోలుగా మాట్లాడతాడని తెలిపారు. అలాంటి మచ్చలేని నాయకుడిని పరుష పదజాలంతో దూషించడం పొన్నం ప్రభాకర్ దుడుకు స్వభావానికి తార్కానమని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ, మేడి శంకరయ్య, కక్కిరేణి రవి, ముత్యాల సాయిలు,గాదె సురేష్, నోముల లింగస్వామి, నోముల మల్లేష్, రామచంద్రం నోముల లక్ష్మణ్, నోముల ప్రతాప్,నోముల శంకర్,నోముల లింగయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కావ్వగూడ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి కార్యక్రమం పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి.



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి మాట తప్పిందని అందుకు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని పలు పథకాలతో కూడిన కార్డులను పంపిణీ చేసి మోసం చేసిందని రాజేంద్రనగర్ భారత రాష్ట్ర సమితి పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆరోపించారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం కవ్వగూడా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీల కార్డులను ప్రజల ముందు ఆయన ప్రదర్శించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ కవగూడా గ్రామంలో పార్టీ ప్రెసిడెంట్ నాగేష్ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మంచాల మోహన్ రావు, ఆర్.బి నగర్ కౌన్సిలర్ కొనమొల్ల శ్రీనివాస్, దీపా మల్లేష్,లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లా డుతూ.... మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు ఉచిత బస్సు సౌకర్యం మినహా పేద మద్దతు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా కవ్వగూడా గ్రామ పరిధిలో ఇంటింటికి పర్యటించిన కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజల్ని ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ముఖ్యంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చోబెట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాడపాతి పరమేశ్వరి, నరేందర్ చిన్నగండు రాజేందర్, పదం రాములు, రమేష్, బాల్ రాజు గౌడ్, రాజశేఖర్ గౌడ్, చరణ్ శేఖర్ యాదవ్, శ్రీశైలం, కవగూడ గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామాల మరియు శంషాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలుఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# జెడ్పీ పీఠంకు చెవిటి వెంకన్న గురి

**జెడ్పీపీఠం బీసీ గౌరవానికి ప్రత్యేకంగా మారనుందా**

**జెడ్పీ చైర్మెన్ రేసులో చెవిటి వెంకన్న ముందంజలో**

**బీసీ వర్గాల ఐక్యతకు ప్రతీకగా చెవిటి వెంకన్న ఎదుగుదల**

**ప్రజల మద్దతుతో జడ్పీ చైర్మెన్ పీఠం వైపు చెవిటి వెంకన్న పయనం**

**చెవిటి వెంకన్న విజయం కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహం నింపనుందా**



**నాగారం అక్షిత న్యూస్ :-** సూర్యాపేట జిల్లా రాజకీయాల్లో కొత్త చైతన్యం మొదలైంది. ఈసారి జెడ్పీ చైర్మెన్ పీఠం బీసీ రిజర్వేషన్ కింద కేటాయించడంతో జిల్లా రాజకీయ సమీకరణాలు మలుపు తిరిగాయి. బీసీలకు లభించిన ఈ అరుదైన అవకాశం ఎవరికీ దక్కుతుందని ఆసక్తి జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి వర్గం మధ్య చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న పేరు జిల్లావ్యాప్తంగా బలంగా వినిపిస్తుంది. నాగారం మండలం స్వయంగా బీసీ రిజర్వుడు మండలంగా ఉండడంతో, అక్కడి ప్రజల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆశీస్సులతో జడ్పీ చైర్మెన్ పదవి చెవిటి వెంకన్నకు దక్కాలని ఆశలు ఊపందుకున్నాయి. చెవిటి వెంకన్న పార్టీ క్రమశిక్షణ, ప్రజాసేవ తపన, మరియు నిరంతర కృషితో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన నేత. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ దిశగా దూసుకెళ్తుందని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నారు. రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం చెవిటి వెంకన్న పార్టీ పట్ల అంకిత భావంతో, ప్రజల పట్ల నిబద్ధతతో వ్యవహరించే నాయకుడిగా జిల్లాలో విశ్వాసం సంపాదించుకున్నారు. ఆయన నాయకత్వంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే వెంకన్న ప్రజల్లో మా నాయకుడు మా మనిషి అని ముద్ర వేయించుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాల్లో విశేష స్పందన తెచ్చింది. ఈ బిల్లుతో బీసీలకు న్యాయం జరుగుతుందని, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరగాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయాలు వెల్లువెత్తు తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వ్డ్ జడ్పీపీఠం బీసీ నాయకత్వం బలాన్ని ప్రతిబింబించే వేదికగా మారినదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం.ఆ వేదికపై నిలబడి బీసీ సామాజిక గౌరవాన్ని నిలబెట్టగల నాయకుడు చెవిటి వెంకన్న అని కాంగ్రెస్ పార్టీ



వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఆయనకు ఉన్న అనుభవం, సీనియార్టీ, ప్రజావ్యక్తి జెడ్పీ చైర్మెన్ పదవికి సహజ పర్వతనిస్తాయని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే నాగారం మండ లంలోని ఆయా గ్రామాలలో చెవిటి వెంకన్నకు ప్రజల మద్దతు ఘననీయంగా పెరిగిందని తెలుస్తోంది. వెంకన్న గెలిస్తే అది వ్యక్తిగత విజయం కాదని కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల గెలుపు అవుతుందని ప్రజల భావన. కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా కూడా చెవిటి వెంకన్నకు బలమైన మద్దతు ఏర్పడినట్లు సమాచారం. పార్టీ సీనియర్ నాయకులు ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రోత్సహిస్తూ, బీసీలకు న్యాయం జరగాలంటే ఈసారి నాయకత్వం చెవిటి వెంకన్నకు ఇవ్వాలని కోరుతున్నారు. జడ్పీ పీఠం కాంగ్రెస్ చేతిలో ఉండటం జిల్లాకు రాజకీయ బలం తెస్తుందని, చెవిటి వెంకన్న ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించగలరని జిల్లా కాంగ్రెస్ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వనీయ సమాచారం. చెవిటి వెంకన్న చిన్ననాటి నుంచి సామాజిక సేవలో ముందున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాక, విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని, గ్రామీణ యువతకు రాజకీయ అవగాహన కల్పించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని ప్రజలు తెలుపుతున్నారు. ఆయన సాఫీ స్వభావం, అందరికీ అందుబాటులో ఉండే తీరుతో అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ పొందారు. జడ్పీ చైర్మెన్ గా ఎన్నికైతే జిల్లాలో అభివృద్ధి సమాన ప్రాతినిధ్యం, బీసీ వర్గాల సాధికారతపై దృష్టి పెట్టే నాయకత్వాన్ని ఆయన చూపగలరని విశ్లేషకులు పేర్కొంటున్నారు. సూర్యాపేట రాజకీయ చరిత్రలు బిసి వర్గాలు ఎప్పటికీ కాంగ్రెస్ వెన్నంటే ఉన్నాయని గుర్తు చేస్తూ ఈసారి బీసీలకు వచ్చిన అవకాశం బీసీల గౌరవాన్ని నిలబెట్టే చెవిటి వెంకన్న వంటి నాయకుడి చేతుల్లోనే ఉండాలి అని బీసీ సంఘం నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలల్లో, పార్టీ శ్రేణుల్లో, రాజకీయ వర్గాల్లో, సూర్యాపేట జెడ్పి పీఠం బీసీలది, ఆ పీఠం చెవిటి వెంకన్నకే దక్కాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

# శిథిలమైన వంతెన బాగు చేయండి

**40 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన కూలుటకు సిద్ధంగా ఉన్నది వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడండి**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ నగరంలోని 12వ డివిజన్ దేశాయిపేట ప్రాంతంలో ఉన్న కెనాల్ బ్రిడ్జ్ కూలడానికి సిద్ధంగా ఉందనీ కావున వెంటనే స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, స్థానిక కార్పొరేటర్లు మున్సిపల్ సిబ్బంది ఆర్ అండ్ బి అధికారులు ఎస్సారెస్పీ ఇంజనీర్లు, వెంటనే స్పందించి మరమత్తు చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ ఆటో డ్రైవర్స్ ధర్నా నిర్వహించారు.వరంగల్ నుండి దేశపేట మీదుగా పైడిపల్లి ఆరె పిల్లకు వెళ్ళు ప్రధాన




రహదారిలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కెనాల్ పై ఉన్న వంతెన నిర్మించిన 40 సంవత్సరాలు దాటిన క్రమంలో శిథిలావస్థకు చేరి రాడ్లన్నీ తుప్పు పట్టి కూలేందుకు సిద్ధంగా ఉన్నదని దీనిపై వెళ్తున్న భారీ వాహనాల వల్ల ప్రమాదం వాటిల్లి ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వివిధ ప్రాంతాల నుంచి మారుమూల గ్రామాల నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు పాఠశాలలు కళాశాలల బస్సులు లారీలు బాటసారిలు నడిచేటువంటి ఈ ప్రధాన వంతెన కూలేందుకు సిద్ధంగా ఉన్నదని దీనిని వెంటనే కొత్త వంతెన వేసి యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించాలని పాలకులను కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ బషీర్ ఆటో డ్రైవర్లు బాటసారులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** తాత్కాలిక బాణాసంచా విక్రయాలతో పాటు బాణా సంచా నిల్వ చేసుకొనిందుకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 16వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు .

## పెద్దషాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పైన శంషాబాద్ ట్రాఫిక్ పిఎస్ పోలీసులు అవగాహన.



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** భావి భారత పౌరులైన విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడంతోపాటు వారిని ట్రాఫిక్ విధులలో భాగస్వామ్యం చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శంషాబాద్ పట్టణం పెద్దషాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు ఏసిపి ట్రాఫిక్ శంషాబాద్ పి, నాగభూషణం శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్,ఎస్.ఐ రమేష్ ధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియమాలైన ఎడమ చేతి వైపు నడవడం హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించటం జరిగింది.త్రాగి వాహనాలు నడపొద్దని తల్లిదండ్రులు మైనర్లకు చెప్పాలని అలాగే మైనర్లు వాహనాలు నడుపుద్దని తదితర అంశాలపై అవగాహన కల్పించి తదంతరం వారిని పెద్దషాపూర్ రోడ్డుపై విద్యార్థులకు ట్రాఫిక్ విధులపై అవగాహన కల్పిస్తూ వారితో ట్రాఫిక్ డ్యూటీ ఎలా ఆపాలి తర్వాత జీబ్రా క్రాసింగ్ మీద పాదాచార్యులు వెళ్తున్నప్పుడు వాహనాలు నిల్పటం అదేవిధంగా విహెచ్ఎఫ్ సెట్ వాడకం వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను పై ట్యాబ్ ద్వారా ఫోటో తీసి చలాన్ జనరేట్ చేయటం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ పాఠశాల దిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
గురువారం | 09| అక్టోబర్ | 2025

## కనక దుర్గమ్మను దర్శించుకున్న బి ఆర్ ఎస్ పార్టీ యువనేత రవీందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** రానున్న అన్నీ ఎన్నికల్లో భారాస విజయం సాధించాలని అమ్మవారికి మొక్కులు, బీసీలను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్, కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది. విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం ఖాయం అని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం, విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించు కున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ఆలయ ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడిం చారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా ను వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్రపూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించేలా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందన్నారు. బీసీలు కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని వెల్లడించారు.

## కాంగ్రెస్ కార్యకర్త ఆళ్ల భాగ్యరాజ్ మృతి బాధాకరం



**కోదాడ అక్షిత ప్రతినిధి** కాంగ్రెస్ కార్యకర్త ఆళ్ల భాగ్యరాజ్ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పార సీతయ్య ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియా విభాగంలో కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలు అందించిన ఆళ్ల భాగ్యరాజ్ పార్థివ దేహం పై పూలమాలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు అదేవిధంగా కోదాడ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అజీమ్ , నడిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# మతోన్మాద రాజకీయాలను యువత తిప్పి కొట్టాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్**

**యువశక్తి నిర్వహిస్తున్న పాలకులు : డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు**

**యువత సామాజిక పోరాటాలు, చేయాలి : కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కోమ్ము శ్రీను**

**డివైఎఫ్ఐ 13వ పాలేరు డివిజన్ మహాసభలో వక్తల పిలుపులు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** మతోన్మాద రాజకీయాలు తిప్పికొట్టే విధంగా యువత ఉద్యమాలకు రావాలని, రాజకీయాలు చేయాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపు నిచ్చారు .పిండిప్రోలు గ్రామంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ 13 వ మహాసభలు రాసాల నవీన్ మాచర్ల రాజశేఖర్ తోట నరేష్ రెడ్డి భూక్య వనజ అధ్యక్ష వర్గంగా ఉండగా ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతను తప్పిదారు పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలకు నడిపిస్తుందని ముస్లింసు క్రిస్టియన్స్ బౌద్ధులు ఇస్సాకులు పైన రెచ్చగొట్టే విధంగా యువతను ప్రేరేపిస్తుందని ఈ మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు యువత చైతన్యం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ భారత దేశంలో అందరూ అన్నదమ్ములని కలిసిమెలిసి




లౌకికత్వంతో మెలగాలని ఆయన పిలుపు నిచ్చారు.యువతకు ఉద్యోగావకాశాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని అవి ప్రభుత్వాలు చేయకుండా యువతను తప్పుదారి పట్టించేందుకు అనేక రకాల మార్గాలను ఎంచుకుంటున్నారని ఆయన వివరించారు. అందుకే అలాంటి తప్పుదారిలో నడవకుండా సక్రమమైన మార్గంలో డివైఎఫ్ఐ చూపిన మాటలు నడవాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని ప్రపంచంలో ఎక్కడా లేని శక్తి భారతదేశంలో ఉందని దాని ఉపయోగించుకోవడం వల్ల ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని యువశక్తిని సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రపంచం నెంబర్ వన్ దేశంగా భారతదేశ ఉంటుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్ మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు ముందున్న అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పైన యోజన రంగ సమస్యల పైన విద్యార్థులు కలిసి పోరాటం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ సామాజిక పోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభ ప్రారంభోత్సవ సూచికగా డివైఎఫ్ఐ జెండాను సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే పోరాడి గురించి చర్చించడం జరిగింది. పదికిపైన తీర్మానాలు మహాసభ ఆమోదించింది.అనంతరం 28 మందితో నూతన కమిటీని 13 మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ మహాసభలో డివిజన్ నాయకులు దిండు మంగపతి వంకత్తుల ప్రతాప్ చీర్ల చక్రి నిమ్మల జగదీష్ కణతాల వెంకటేశ్వర్లు జక్కంపూడి కృష్ణ, ఉరడి చంటి సిద్దు అరవింద్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్ వరుణ్ పల్లి శ్రీను తో పాటుగా మరో 150 మంది పాల్గొన్నారు. బింగి రమేష్ పిండి ప్రోలు గ్రామ నాయకులు దొండెటి నిర్మల్రావ్ బాబు పద్మనాభల సుధాకర్ నాగాటి సురేష్ పప్పుల ప్రసాద్ పప్పులు ఉపేందర్ నెరసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై దాడిని రాజ్యాంగం, దేశంపై దాడిగా చూడాలి

**సీపీఎం నిరసన.**

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండలం కమిటీ సభ్యులు పిసికే భాస్కర్ అధ్యక్షతన కాటేదాన్ చౌరస్తా ఈరోజు తీవ్ర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేశారు. ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై దాడిని రాజ్యాంగం, దేశంపై దాడిగా చూడాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై మత ముష్కరుల పైశాచికత్యం రోజు రోజుకు పెరుగుతుందని తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.లౌకికతత్వంపై మనువాదుల పరాకాష్టకు చేరిన విద్వేషం ఈచర్యాని సరోపించారు. -యావత్ దేశం ఐక్యంగా మతోన్మాద, మనువాదాన్ని అడ్డుకోవాలని నేతలు సమాజానికి పిలుపునిచ్చారు. అనంతరం సిపీఎం పార్టీ మండల నాయకులు రుద్రకుమార్ మాట్లాడుతూ...దేశంలో ఆతున్నత న్యాయ అధికారి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగంపై , ప్రజాస్వామ్యంపై , లౌకిక వివాదంపై మొత్తం దేశ విలువ మీద జరిగిన దాడిని ఖండిస్తూ. మతోన్మాదులు , మనువాదులు ప్రధాన న్యాయ మూర్తిపై దాడి చెయ్యటం ద్వారా దేశ రాజ్యాంగాన్ని ఏమైనా చేయగలమనే ఉన్మాదానికి తెగించారని అన్నారు చరిత్రలో ఎప్పుడు లేనివిదంగా భారత ప్రధాని నరేంద్రమోది పి ఏం అయిననాట నుంచి దేశం ఆ దోగతిఫలవుతుందని మండిపడ్డారు.




అధికారం అధికారం ఉంది కదా అని కేంద్రం తన ఇష్టం వచ్చినట్లు భారత రాజ్యాంగాన్ని సవరిస్తూ అనేక ఆర్టికల్స్ను రద్దు చేస్తూ పోతే దేశ ప్రజలు ఊరుకోబోరని తగిన గుణపాఠం కేంద్రానికి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిన్నటి ఘటన ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటన ఒకవ్యకి చేసింది కాదని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న మనువాద సంస్కృతి , భావజాల ఆధిపత్యం నుండి జరిగిందిగా చూడాలని అన్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా చీఫ్ జస్టిస్ భాధ్యతలు చేపట్టిన వెంటనే మహారాష్ట్ర పర్యటనకు వెళ్లినప్పుడే ఫోటోకాల్ పాటించ కుండా బీజేపీ ప్రభుత్వం అవమాన పరిచిందని అప్పుడే బీజేపీ నేతలపై చర్యలు తీసుకోని ఉంటే ఈ ఉన్మాదుడు ఇంతకు భరితెగించే వారు కాదని విమర్శించారు. మను వాదులు, ఆధిపత్య వర్గాలు మేము ఏమీ చేసిన ప్రభుత్వ అండ ఉందనే ధైర్యంతో విర్రవీగుతున్నారని అన్నారు. సిందూర్ ఘటనలో కూడా మధ్యప్రదేశ్ మంత్రి వ్యాఖ్యానాల విషయంలో బీజేపీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాయని విమర్శించారు. అందుకే ఇప్పుడు అత్యన్నత న్యాయాది కారిపైనే దాడి చెయ్యటానికూడ మతోన్మాదులు, మనువాదులు వెనకాడ లేదని విమర్శించారు. దేశంలో రోజురోజుకుదళితుల, సామాజిక తరగతుల ఉన్నతిని ఆదిపత్య భావజాలం కలిగిన ఉన్మాదులు సహించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. యావత్ సమాజం ఈ దాడిని ముక్త కంఠంతో ఖండించిచాలని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఐత్యతతో మనువాదాన్ని , మతోన్మాద శక్తులను ఎదిరించి రాజ్యాంగాన్ని కాపాడు కుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సచిన్. ప్రవీణ్ .బాలరాజు. నరసింహ. దత్తు. వెంకటేష్ గౌడ్. శశికాంత్. లక్ష్మణ్. రాము. వీరితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మెదక్, అక్షిత బ్యూరో : మల్కాపూర్ గ్రామ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ శివాలీల అనుచరులతో కలిసి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆహ్వానించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అధికార మదంతో కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తామని, పార్టీ మారే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ,420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను, కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. తామే అభ్యర్థులమని ప్రతి ఒక్కరూ కృషి చేసి, నాలుగు మండలాల్లో ఎంపీటీసీలు , జడ్పీటీసీ లు స్థానాలు గెలుచుకో వాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు.కలిసి ఉంటే నిలిచి ఉంటాం, విడిపోతే పడిపోతాం అని అన్నారు. రాష్ట్రం మొత్తం మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు. తమ్ముళ్లు, చెల్లెళ్ల ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లింది. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు ₹4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది?" చింతా ప్రభాకర్ ప్రశ్నించారు. మహాలక్ష్మీ పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. నెలకు ₹2,500 ఇస్తామని చెప్పి, ఈ రోజుకు ఒక్కో మహిళకు దాదాపు ₹55,000 బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన 8 లక్షల మంది ఆడబిడ్డలకు 8 లక్షల తులాల బంగారం బాకీ. ఇది నయవంచన కాదా?" అని చింతా ప్రభాకర్ మండిపడ్డారు. వృద్ధులు, వితంతువుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలకుండా పోదు. నెలకు ₹4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ఒక్కొక్కరికి ₹44,000 బాకీ పడ్డారు. దివ్యాంగుల విషయంలో మరీ దారుణం. నెలకు ₹6,000 ఇస్తామని హామీ ఇచ్చి, కేసీఆర్ పెంచిన ₹4,000 మాత్రమే ఇస్తున్నారు. అంటే ప్రతి నెలా ₹2,000 కోత పెడుతూ, ఒక్కో దివ్యాంగుడికి ₹44,000 బాకీ ఉన్నారు" అని చింతా ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులకు స్కూటీలు, యువతకు ₹5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఆటో అన్నలకు ₹24,000.. అన్నీ బాకీలే. గృహజ్యోతి పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. ఈ మోసాల నిజాలను ప్రజల ముందు ఎండగడతాం" అని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డిసి సిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, రాష్ట్ర నాయ కులు ఎంపి ముఖీమ్, డా.శ్రీహరి, పాండు రంగం, మండల పార్టీ అధ్యక్షులు విటల్, శ్రీధర్ రెడ్డి, రాందాస్,కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మల్ల గౌడ్, రుక్మోద్దీన్, ప్రేమ నందం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు , కార్యకర్తలు ఉన్నారు..



# బారి గంజాయి పట్టుకున్న కేయూ పోలీసులు



వరంగల్, అక్షిత బ్యూరో: గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు.ఈ సందర్భంగా హనుమ కొండ ఏసిపి నర్సింహారావు కేసు వివరాలు తెలుపుతూ రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని, వారిని విచారించగా రాను హొస్సైన్,తండ్రి అల్తాప్ హొస్సైన్, సుకరుర్బుతి, కోచ్ బెహర్, దిన్హత, వెస్ట్ బెంగాల్ నివాసులు గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, సిరెన్ బర్మన్,సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్ , వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో ఆట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, విషయాన్ని తన చిన్ననాటి స్నేహి తుడు అయిన మరో నిందితుడు నూర్ మహమ్మద్ మియా, కోచ్ బేహార్, దిన్హత, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్ముతే అధిక డబ్బులు సంపాదం చవచ్చునని అనుకోని వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజా యి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికిం ద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలీస్ వారిని చూసి భయపడి మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హను మకొండ బస్ స్టేషన్ కు వచ్చి మంగళవారం హైవే లోకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు ఆపే క్రమంలో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి సిజ్ చేశారు. వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని గంజాయి అమ్మకం దారులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి హనుమకొండ ఏసిపి నరసింహారావు అభినందనలు తెలిపారు.

# భద్రాచలంలో అక్రమ టపాసుల స్థావరాలపై సంయుక్త దాడులు

## పది లక్షల విలువైన టపాసులు స్వాధీనం నలుగురిపై కేసులు నమోదు



భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై బుధవారం జిల్లా టాస్కోర్స్, భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించడం జరిగింది.భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ,ఇండస్ట్రియల్ ఏరియా , గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది.సుమారుగా పది లక్షల రూపాయల విలువ గల దీపావళి టపాసులను స్వాదీనం చేసుకున్నారు.ఎవరైనా అనుమతులు లేకుండా,నియమ నిబంధనలను పాటించకుండా దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు.ఈ విధంగా నివాస ప్రాంతాలలో ఉంచిన నిల్వల వలన గతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ప్రజా హితార్థం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎవరైనా ఈ విధంగా టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 నకు గానీ,స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ , సీఐ నాగరాజు కోరారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఏపిడి సుధీర్



దుబ్బాక అక్షిత ప్రతినిధి : ప్రతి స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ డి సుధీర్ అన్నారు. బుధవారం వివో ఎలా సమీక్ష సమావేశం కు హాజరై సర్ఫ్ కార్యక్రమాలు అన్నింటిని ముందు ఉంచాలన్నారు. ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వివోఎలా కు సూచించారు. బ్యాంకులో మహిళలు తీసుకున్న లోను ను క్రమం తప్పకుండా చెల్లించేలా చూడాలన్నారు. ప్రతి చిన్న సంఘం క్రమం తప్పని సమావేశం నిర్వహించనున్నారు. మహిళలు ఎదిగేందుకు బ్యాంకు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. అవసరమైన మహి ళలకు ఉపాధి కల్పించడానికి పిఎం ఎఫ్ఎంఈ ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్ నాటు కోళ్ల పెంపకం లాంటి కార్యక్రమాలు అందించాలన్నారు. అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం యాదగిరి, సీసీలు కుమార్, అంజమ్మ, అకౌంటెంట్ ఆపరేటర్ రేఖ,వివో ఏలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎం పోటీ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎం పోటీ చేస్తుందని సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ స్పష్టం చేశారు.బుదవారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో జరిగిన గ్రామ శాఖ సమావేశంలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకుల వైఫల్యాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ట్ గవాయ్ పై బూటు దాడి చేసిన మతోన్మాద న్యాయవాదిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంపై దాడిగా భావించి ప్రజలు నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి డంకర శ్రీను,సాధు శరత్ బాబు,కావూరి భగత్ సింగ్,మల్లూరు వెంకటేశ్వరి,వంగూరి వెంకటేశ్వరరావు, బొందల యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్

### డివిజన్ నాయకులతో ముఖ్య సమావేశం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఖమ్మం పట్టణ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోడ్ ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశాను సారము టిపిసిసి సూచన మేరకు ప్రతి డివిజన్ నుండి 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తికి ఒక ఓటు అనేది రాజ్యాంగానికి మూల స్తంభం అని ఈ వ్యవహారంలో తీసి ఆ నిర్వచించడం లేదని ధ్వజమెత్తారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. బీహార్ లో ఓటర్ల లిస్ట్ లో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాలని కోరారు. అంతే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనరిటి నాయకులు రబాని జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ గౌజ్ నగర మైనరీటి అధ్యక్షుడు అబ్బాస్ ఖమ్మం నగర అధ్యక్షుడు యశ్వంత్ ఖమ్మం నగర డివిజన్ ప్రెసిడెంట్స్ రమేష్ శ్రీనివాస్ కనకరాజు పూర్ణచంద్ మహమూద్ వెంకటయ్య సుగుణ కృష్ణ రమేష్ రవి రాజీ ప్రవీణ్ ప్రసాద్ యాకూబ్ పాషా అబ్దుల్ అహద్ జని జహీర్ శ్రీనివాస్ విరయ జనిమియ శ్రీనివాస్ రావు నరేందర్ చంద్రశేఖర్ రియాజ్ గజ్జి సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకముగా వ్యవహరించాలి

### వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పాలకుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు ముందుగా పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సిఐ జానకీరాం, ఎస్. ఐ పవన్ పాల్గొన్నారు.






## లిప్పన్ కళారూపానికి ఆధునికత...

### గీతంలో నెక్సస్ 2025 పేరిట సృజనాత్మకత,సంస్కృతి సహకార వేడుక






**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ బుధవారం నెక్సస్ 2025 పేరిట సృజనాత్మకత,సంస్కృతి, సహకారం యొక్క ఉత్సాహభరితమైన వేడుకను నిర్వహించి,లిప్పన్ కళ యొక్క కాలాతీత ఆకర్షణను సమకాలీన వెలుగులోకి తీసుకొచ్చింది. శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపాన్ని ఆధునిక లెన్స్ ద్వారా తిరిగి ఊహించుకుంటూ, సాంస్కృతిక వారసత్వాన్ని సమకాలీన డిజైన్ సున్నితత్వాలతో మిళితం చేశారు.ఈ కార్యక్రమంలో ఎనిమిది కళాశాలలకు చెందిన 55 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,ఒకరికి మరొకరు సహకరించుకోవడంతో పాటు ఇతరులతో పరిచయాలను పెంచుకుని, తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. సాంప్రదాయ చేతిపనుల యొక్క సాధారణ అన్వేషణగా ప్రారంభమై,ఆవిష్కరణ, బృంద కృషి,కళాత్మక వ్యక్తీకరణలతో కూడిన కాన్వాస్ గా పరిణామం చెందింది.స్కెచ్ బుక్ లు సంక్లిష్టమైన నమూనాలతో రోజంతా వికసించాయి. నైపుణ్యం కలిగిన చేతుల కింద గాలికి ఎండిపోయిన బంకమట్టి రూపాంతరం చెంది, చేతిపనులను ప్రతిబింబించాయి. వర్ధమాన వాస్తుశిల్పులు శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపాన్ని ఆధునిక మెరుగులద్దారు. నెక్సస్ లో పాల్గొన్న వారంతా తమ ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం,నేటి నిర్మాణ, కళాత్మక వ్యక్తీకరణలలో సాంప్రదాయ మూలాంశాలు తాజా అర్థాన్ని ఎలా పొందవచ్చో అన్వేషించడంతో వాతావరణమంతా శక్తి, ఊహతో సజీవంగా మారింది. తత్ఫలితంగా,భారతదేశ కళాత్మక వారసత్వాన్ని,యువత ఆవిష్కరణ స్ఫూర్తిని ప్రతిబింబించే సృజనాత్మక ప్రదర్శనగా నిలిచిపోయింది.ఈ కార్యక్రమాన్ని వీక్షా నోముల (యూనిట్ సెక్రటరీ,మూడో సంవత్సరం),జక్కిడి అద్వయ స్ఫూర్తి (యూనిట్ డిజైనర్,రెండో సంవత్సరం)తో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రుతి గాప్లి సమన్వయం చేశారు.

## అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

### అర్ధాకలితో అలమటిస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశం లో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక అర్ధాకలితో ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ అర్హతలు కలిగి ఉన్నప్పటికీ వేతనాలలో మాత్రం విచక్షణ ఉందని వాపోయారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డిని రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం కలిసి సమస్యలు ఏకరువు పెట్టగా మీ సమస్యలు పరిష్కరించడానికి మా వంతు ప్రయత్నం చేస్తారని అదేవిధంగా అధ్యాపకుల పదవి విరమణ వయస్సు రెగ్యులర్ కాంట్రాక్టు అధ్యాపకుల తో సమానంగా 65 65 సంవత్సరాల వరకు మీకు కూడా పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఆధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేయాలని ఇది రొటీన్ గా జరిగే పని అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు తమ ఆధీనంలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్త సమస్యగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తూ పార్ట్ టైం అధ్యాపకులను కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ బూర డాక్టర్ నివాస్ డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు